# యేసు మరియు సమరయులు - కోతకు వచ్చిన పంట

## అన్ని జాతుల వారిలో శిష్యులను తయారుచేయమని యేసు మనకు ఆజ్ఞాపించాడు.

పిల్లలకు బోధించేవారు R5bని చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన:** "ప్రభువైన యేసూ, అందరిచేత నిర్లక్ష్యం చేయబడినా, మేము వెళ్ళి వారికి సువార్తనందించాలని నీవెవరి కొరకైతే యోచిస్తున్నావో వారిని మా సంఘానికి చూపించు, వారి వద్దకు ఎవరిని పంపించాలో తెలుపు."

**1. మీ సంఘానికి సమీపంలో ఉన్న "కోతకు వచ్చిన పొలాలను" చూడడానికి మీ హృదయాన్ని సిద్ధపర్చుకొండి.**

### యేసు మరియు సమరయులు



ఈ సంఘటన పూర్వాపరాలను అర్థం చేసుకోవడానికి, **యోహాను 4:4-26** చదవండి.

ఇంకా ఎంతో మంది రక్షణ పొందని జనాంగాల విషయంలో యేసు దృక్పథమేమిటో తెలుసుకోవడానికి **యోహాను 4:27-42** చదవండి.

**గమనిక :** యేసు మరియు ఆయన శిష్యులు యూదా జనాగంగానికి చెందిన వారు ఆ రోజులలో యూదులు సమరయులను అంటరానివారుగా చూసేవారు.

క్రింది వివరాలు కనుగొనండి.

ఎ) అందరూ ద్వేషించే సమరయులను యేసు ఏ విధంగా చూశాడో 27 మరియు 40 వచనాలలో చూడండి.

బి) సమరయులను ఏ విధంగా చూడాలో యేసు తన శిష్యులకు చెప్పడం 35వ వచనంలో చూడండి.

సి) సమరయులు యేసునందు ఎందుకు విశ్వాసముంచటానికి వచ్చారో 41వ వచనంలో కనుగొనండి.

*(జవాబులు : ఎ) ఆయన వారితో మాట్లాడాడు, దయగా ప్రవర్తించాడు. వారితో కొన్ని రోజులున్నాడు.*

*బి) కోతకు వచ్చిన పొలాలవలె వారిని చూడమన్నాడు.*

*సి) యేసు మాట్లాడిన మాటల వల్ల)*

### ఇతర జాతులను గూర్చి యేసు మనకిచ్చిన సమున్నతమైన ఆజ్ఞ

**మత్తయి 28:16-20 చదవండి.**

ఎ) 18వ వచనంలో తన సువార్త ఎంత వరకు వ్యాపించాలని యేసు కోరుకొన్నాడో చూడండి.

బి) ప్రతి జాతిలోను క్రొత్తగా విశ్వాసముంచిన వారి కొరకు మనమేం చేయాలో 19 మరియు 20 వచనాలలో చూడండి.

సి) ఇతర జాతులలోకి సువార్తను విశ్వాసులు ఇంకా ఎన్ని రోజుల వరకు తీసుకొని వెళ్ళాలి?

*(జవాబులు : ఎ) ప్రతి జాతిలోనికి.*

*బి) మన స్వంత వారికి మనం ఎలాగైతే బాప్తీస్మమిచ్చి యేసుకులోబడాలని బోధిస్తామో అలాగే వారి విషయాలలో కూడ చేయాలి.*

*సి) యేసు తిరిగి వచ్చేంత వరకు లేదా ఈ యుగాంతం వరకు)*

దేవుని ప్రజలు **సువార్తను తీసుకొని వెళ్ళవల్సిన ప్రదేశాలు నాలుగున్నాయి.** తన్ను వెంబడించేవారు ఎక్కడికి వెళ్ళాలని యేసు చెప్పాడో **అపొస్తలుల కార్యములు 1:6-11లో** చూడండి.

ఎ) మనం విశ్వాసులను తయారుచేయడం ఎక్కడ ప్రారంభించాలి?



బి) తర్వాత ఎక్కడికెళ్ళాలి?

సి) ఆ తర్వాత ఎక్కడికెళ్ళాలి?

డి) చివరగా ఎక్కడికెళ్ళాలి?

*(జవాబులు(8వ వచనంలో) : ఎ) యెరూషలేములో అంటే మన స్వజనుల మధ్య.*

*బి) యూదయ అంటే ఇతర నగరాలలో ఉన్న మన స్వంత జాతివారి మధ్యకు వెళ్ళాలి.*

*సి) సమరయ అంటే మనకు సమీపంలో మన చుట్టూ జీవించే ఇతర జాతుల వారి వద్దకు వెళ్లాలి.*

*డి) భూదిగంతముల వరకు అంటే నిర్లక్ష్యం చేయబడిన జనులు. ఇంకా సువార్తవినని జాతులు ఏ దేశంలో ఉన్నా సరే వారి వద్దకు వెళ్ళాలి)*

**తన సువార్తను ఏ జాతి వారికి ప్రకటించాలని యేసు మనలను కోరుతున్నాడు.**

**గమనిక :** అన్యులు అంటే యూదులు తప్ప మిగిలిన వారంతా అని అర్థం.

| | |
|---|---|
| రోమా 15:14-21 చదివి క్రింది విషయాలు కనుగొనండి.<br>ఎ) ఇతర జాతుల వారు దేవునికి ఎందుకు అంగీకారమయ్యారో 16వ వచనంలో కనుగొనండి.<br>బి) ఇతర జాతుల వారిలో విశ్వాసులను తయారుచేయడానికి కావల్సిన శక్తి మనకు ఎక్కడ నుండి వస్తుందో 18 మరియు 19 వచనాలలో చూడండి.<br>సి) క్రొత్త విశ్వాసులను తయారుచేయడానికి మనమెక్కడికి వెళ్ళాలో 20వ వచనంలో చూడండి. | <br>సమరయ |

*(జవాబులు : ఎ) వారు యేసునందు విశ్వాసముంచినప్పుడు పరిశుద్ధాత్ముడు వారిని పవిత్రపరుస్తాడు గనుక.*

*బి) క్రీస్తు నుండి మరియు పరిశుద్ధాత్ముని నుండి.*

*సి) ఇంకా యేసును గూర్చి తెలుసుకొనని వారి వద్దకు)*

**2. మీ జతపని వారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి.**

**గుర్తించండి :** మీ సంఘానికి సమీపంలో నివసించేవారు మరియు ఇంత వరకు నిర్లక్ష్యం చేయబడిన వారెవరో గుర్తించండి?

**ప్రార్థించండి :** అటువంటి వారి కొరకు మీ సంఘం ఏం చేయాలో వారికి సువార్త ఎలా అందించాలో చర్చించి, వారి కొరకు ప్రార్థించండి.

**దర్శించండి :** వారి భౌతిక మరియు ఆత్మీయ అవసరాలను తెలుసుకోవడానికి ఆ జాతికి చెందిన వారిని దర్శించండి.

**తెలుసుకొండి :** ఇతర దేశాలలో నివసించే వివిధ జాతులవారు ఎవరైతే ఇంకా సువార్త వినకుండా ఉన్నారో ఎవరైతే నిర్లక్ష్యానికి గురైనారో వారిని గూర్చిన వివరాలతో ఒక నివేదిక తయారుచేసి మీ సంఘానికి సమర్పించండి.

**3. ఆరాధన సమయం కొరకు మీ తోటి వారితో కలిసి కార్యక్రమం రూపొందించుకొండి.**

బావి దగ్గర ఉన్న సమరయ స్త్రీ కథను నాటికగా ప్రదర్శించమని పిల్లలకు చెప్పండి వారు తయారుచేసుకొన్న ప్రశ్నలను పెద్దలనడగమని చెప్పండి. వారమంతా మీరేం నేర్చుకొన్నారో తెలిపే నివేదిక తయారుచేయండి. నిర్లక్ష్యం చేయబడిన తెగలవారిని గూర్చి ప్రార్థించండి వారి వద్దకు వెళ్ళాలని కోరుకొంటున్న మిషనరీల కొరకు ప్రార్థించండి. మీ సంఘంలో అపొస్తలులను లేవనెత్తమని పరిశుద్ధాత్మున్ని అడగండి. వారిని నిర్లక్ష్యం చేయబడిన తెగల మధ్యకు పంపించి

అక్కడ మీ సంఘం మరొక సంఘానికి జన్మనిచ్చేలా చేయమని ప్రార్థించండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి : యెషయా 52:13 మరియు 53:6 చదవండి. ప్రతి దేశంలో నివసించే అన్ని తెగల వారికి తన రక్షణ అందించబడాలని ప్రభువైన యేసు కోరుకొంటున్నాడని వివరించండి. మరియు వేల కొలది తెగలలోని విశ్వాసులు మనవలెనే ప్రభురాత్రి భోజనం తీసుకొంటున్నారని చెప్పండి.

**యోహాను 4:35 కంఠస్థం చేయండి.** కోతకొచ్చిన పొలాలవైపు చూడమని ఆ వాక్యం మనకు తెలుపుతుంది.

**ప్రార్థన :** పరలోకపు తండ్రీ మమ్మల్ని రక్షించడానికి చనిపోయి తిరిగి లేచిన యేసును మాకిచ్చినందుకు వందనాలు. నిర్లక్ష్యం చేయబడిన వారికి, మరియు ఇతర తెగల వారికి ఈ సువార్తను అందించడానికి మాకు సహాయం చేయి.



Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net